# మనం కరీంనగర్

రాజన్న సిరిసిల్ల, జగిత్యాల, పెద్దపల్లి

మంగళవారం | 16| డిసెంబర్ | 2025 | పేజీలు : 2



## వీ-హబ్ భవన పెండింగ్ పనులు వెంటనే పూర్తి చేయాలి




# ముగిసిన మూడో విడత ప్రచారం



- గెలుపే ధ్యేయంగా పావులు కదుపుతున్న అభ్యర్థులు
- పల్లెల్లో ప్రలోభాలకు ఎర
- రేపు చివరి విడత పోలింగ్




హుజురాబాద్ నియోజకవర్గం పరిధిలోని హుజురాబాద్,జమ్మికుంట, ఇల్లందకుంట, వీణవంక మండలాలలో నిర్వహించనున్న మూడో విడత ఎన్నికల ప్రచారానికి సోమవారం సాయంత్రంతో తెర పడింది.గెలుపే ధ్యేయంగా పావులు కదుపుతున్న అభ్యర్థులు చివరి రోజు ముమ్మరంగా ప్రచారం నిర్వహించారు. ప్రధాన పార్టీల అభ్యర్థులు మేజర్ పంచాయతీలు, మండల కేంద్రాలపై ప్రత్యేక దృష్టి సారించారు. ఎన్నికల సమయం సమీపిస్తుండడంతో ఓటర్లను ప్రసన్నం చేసుకునుందుకు గ్రామాల్లో పెద్ద ఎత్తున ప్రలోభాలకు దిగుతున్నారు. యథేచ్ఛగా మద్యంతో పాటు డబ్బు పంపిణీతో ఓటర్లను ప్రలోభాలకు గురి చేసేందుకు సిద్ధమవుతున్నారు.

-హుజురాబాద్, మనంన్యూస్

2 లో




## భూ భారతిపై ఇన్‌ఛార్జి కలెక్టర్ సమీక్ష

2 లో

## అమృత్ 2.0 పనులు త్వరితగతిన పూర్తి చేయాలి

2 లో



- మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ అర్బన్ డెవలప్మెంట్ సెక్రటరీ శ్రీదేవి
- వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష
- హాజరైన ఇంచార్జి కలెక్టర్ గరిమా అగ్రవాల్

# ఒపెన్ స్కూల్ లో ప్రవేశాలకు చివరి అవకాశం

**దండేపల్లి, డిసెంబర్ 15 (మనం న్యూస్) :** 2025-26 విద్య సంవత్సరానికి గాను సార్వత్రిక దూర విద్యా విధానంలో పదవ తరగతి, ఇంటర్లో ప్రవేశాలు పొందేందుకు ఈనెల 17 చివరి తేదీ అని అవకాశాన్ని సద్విని చేసుకోవాలని దండుపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఓపెన్ స్కూల్ కోఆర్డినేటర్ సంఘర్ష రాజేశ్వరరావు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. 17లోగా తత్కాల్ ఫీజు ద్వార ఓవెన్ స్కూల్లో టెన్త్, ఇంటర్లో చేరేందుకు ఇది చివరి అవకాశం అని. అర్హులైన అభ్యాసకులు ఓపెన్ స్కూల్లో చేరేందుకు తత్కాల్ ఫీజు చెల్లించి చేరాలన్నారు. చేరే వారు అన్ని నిజ ధృవీకరణ పత్రాలతో సంప్రదించాలన్నారు. ఇది ఫీజ్ స్థానిక మీసేవ, ఆన్లైన్ కేంద్రాలలో వెల్లింది. రెండు జతల అన్ని పత్రాలు పాఠశాలలో అందజేయాలన్నారు. మరిన్ని వివరాల కోసం 8309769067లో సంప్రదించాలన్నారు.

# రోడ్డు ప్రమాదంలో ఆటో డ్రైవర్ మృతి



**కాసిపేట, డిసెంబర్ 15(మనంన్యూస్):** కాసిపేట మండలం దేవాపూర్, సల్పలవాగు రోడ్డు పై ఆదివారం రాత్రి జరిగిన ఆటో ప్రమాదం లో దుబ్బగుడెం కే గ్రామానికి చెందిన ఆటో డ్రైవర్ దుర్గం గోపాల్ (55సం) మృతి చెందారు. స్థానికులు తెలియ చేసిన వివరాల ప్రకారం, రాత్రి సుమారు పదకొండున్నర సమయంలో గోపాల్ తన ఆటో తోలుకుంటూ ఇంటికి వస్తున్న క్రమం లో సల్పలవాగు సమీపంలో ఆటో అదుపుతప్పి, రోడ్డు పక్కన వున్న చెట్టును బలంగా డీ కొట్టినట్టు తెలిపారు. సమాచారం తెలిసిన కుటుంబ సభ్యులు ప్రమాద స్థలానికి చేరుకొని, తీవ్ర గాయాలతో వున్న గోపాల్ ను మంచిర్యాల ప్రభుత్వ ఆసుపత్రికి, అక్కడ నుండి మెరుగైన చికిత్స కోసం కరింనగర్ ఆసుపత్రికి తరలిస్తుండగా, సోమవారం తెల్లవారు సమయం లో మార్గమధ్యలో మరణించినట్టు తెలియచేశారు. మృతుని భార్య రమాదేవి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని విచారణ చేపట్టినట్టు ఎస్సై గంగారామ్ పేర్కొన్నారు.

# పేదలకు దుప్పట్లు పంపిణీ చేసిన జిల్లా ధనుంజయ్




**కోరుట్ల డిసెంబర్ 15 (మనం న్యూస్) :** శ్రీ శివమార్కండేయ కోటినవదుర్గ దేవాలయ చైర్మన్ జిల్లా ధనుంజయ్-దీపారాణి కుమారుడు జిల్లా యశ్వంత్ (ఖిఅ) పుట్టినరోజు సందర్భంగా ఆలయ ప్రాంగణంలోని నిరుపేదలకు దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో యశ్వంత్ తల్లిదండ్రులు పద్మశాలి సంఘ నాయకులు గడ్డం మధు, 32వ వార్డు తాజా మాజీ కౌన్సిలర్ జిందం లక్ష్మీనారాయణ, పద్మశాలి సంఘ ప్రధాన కార్యదర్శి బండ్ల రవికుమార్, ఆలయ కమిటీ డైరెక్టర్లు అడెపు నరేష్, అందె సురేష్, రుద్ర సురేష్ , దైవశెట్టిలు అల్లె లక్ష్మీనారాయణ, వంగరి గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# సిటీ కేబుల్ శ్రీనివాస్ కుమార్తె గుండెపోటుతో మృతి



**గోదావరిఖని, డిసెంబర్ 15 (మనం న్యూస్):** రామగుండం కార్పొరేషన్ పరిధి గాంధీ నగర్ కు చెందిన మీడియా సోదరుడు సిటీ కేబుల్ శ్రీనివాస్ కుమార్తె సోమవారం హఠాత్తుగా గుండెపోటుకు గురై మృతి చెందడం అత్యంత విషాదకరం. ఈ విషయం తెలుసుకున్న వెంటనే రామగుండం నియోజకవర్గ ఎమ్మెల్యే ఎంఎస్ రాజ్ ఠాకూర్ సతీమణి మనాలి ఠాకూర్ తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేస్తూ మృతురాలి కుటుంబాన్ని పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. కుమార్తె మృతి చెందడం శ్రీనివాస్ కుటుంబానికి తీవ్ర వేదనని, ఈ దుఃఖ సమయంలో వారి కుటుంబసభ్యులకు దేవుడు మనోధైర్యం ప్రసాదించాలని, మృతురాలి ఆత్మకు శాంతి చేకూరాలని మనాలి ఠాకూర్ ఆకాంక్షించారు.

# భూ భారతిపై ఇంచార్జి కలెక్టర్ సమీక్ష

## ఆర్డీవోలు, తహసీల్దార్లతో సమావేశం



**రాజన్న సిరిసిల్ల,డిసెంబర్15(మనం న్యూస్):** భూ భారతి అమలుపై ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ సమీక్షించారు. జిల్లాలోని సిరిసిల్ల, వేములవాడ ఆర్డీవోలు, తహసీల్దార్లతో జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో సోమవారం సమీక్ష సమావేశం ఇంచార్జి కలెక్టర్, అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ తో కలిసి సోమవారం నిర్వహించారు. భూ భారతి, సాదా బైనమా, రెవెన్యూ సదస్సుల దరఖాస్తులు, ప్రభుత్వ భూములు, అసైన్డ్ భూముల స్థితిగతులపై ఆరా తీశారు. ఈ సందర్భంగా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. భూ భారతి లో ఉన్న ప్రభుత్వ భూములు, అసైన్డ్ భూముల వివరాలు పక్కాగా ఉండాలని స్పష్టం చేశారు. ఈ మేరకు ఒక ప్రణాళిక ప్రకారం కసరత్తు చేసి పనులు పూర్తి చేయాలని సూచించారు. ఈ సమావేశంలో ఆర్డీవోలు వెంకటేశ్వర్లు, రాధాభాయ్, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ నిఖిత, పర్యవేక్షకులు వేణు, సురేష్, ఆయా మండలాల తహసీల్దార్లు తదితరులు పాల్గొన్నారు.

# ముగిసిన మూడో విడత పంచాయతీ ఎన్నికల ప్రచారం

**హుజురాబాద్, డిసెంబర్ 15 (మనం న్యూస్):** హుజురాబాద్ నియోజకవర్గం పరిధిలోని హుజురాబాద్, జమ్మికుంట, ఇల్లందకుంట, వీణవంక మండలాలలో నిర్వహించనున్న మూడో విడత ఎన్నికల ప్రచారానికి సోమవారం సాయంత్రంతో తెర పడింది.

గెలుపే ధ్యేయంగా పావులు కదుపుతున్న అభ్యర్థులు చివరి రోజు ముమ్మరంగా ప్రచారం నిర్వహించారు. ప్రధాన పార్టీల అభ్యర్థులు మేజర్ పంచాయతీలు, మండల కేంద్రాలపై ప్రత్యేక దృష్టి సారించారు. ఎన్నికల సమయం సమీపిస్తుండడంతో ఓటర్లను ప్రసన్నం చేసుకునుందుకు గ్రామాల్లో పెద్ద ఎత్తున ప్రలోభాలకు దిగుతున్నారు. యథేచ్ఛగా మధ్యంతో పాటు డబ్బు పంపిణీతో ఓటర్లను ప్రలోభాలకు గురి చేసేందుకు సిద్ధమవుతున్నారు.

**పల్లెల్లో ప్రలోభాలకు ఎర...**

మూడో విడత ఎన్నికలకు గడువు సమీపిస్తున్న కొద్ది అభ్యర్థుల్లో టెన్షన్ పెరుగుతోంది. చిన్న గ్రామ పంచాయతీల్లోనూ రూ.10 లక్షల వరకు ఖర్చు పెట్టేందుకు పలువురు అభ్యర్థులు వెనకాడడం లేదు. గ్రామాల్లోని వార్డుల వారీగా లెక్కలు వేసి కేటాయింపులు చేసేందుకు సిద్ధమవుతున్నారు. కొన్ని గ్రామపంచాయతీలో ఒక్కో వార్డుకు రూ.లక్ష నుంచి రూ.2 లక్షల వరకు ఓటర్లకు పంపిణీ చేస్తున్నట్లు పలువురు చర్చించుకుంటున్నారు.

**గెలుపే ధ్యేయంగా పావులు కదుపుతున్న అభ్యర్థులు...**

ఎన్నికలకు గడువు సమీపిస్తుండడంతో అభ్యర్థులు ఓట్లు రాబట్టే పనిలో నిమగ్నమయ్యారు. అన్ని అస్త్రాలు ప్రయోగిస్తూ వస్తున్న అభ్యర్థులు ఇప్పుడు ప్రలోభాలకు తెర లేపబోతున్నారు. గ్రామాల్లో పలువురు అభ్యర్థులు జోరుగా మద్యం పంపిణీ చేసేందుకు రంగం సిద్ధం చేసుకుంటున్నారు. పలు గ్రామాలలో ప్రధానంగా మహిళా సంఘాలు, కుల సంఘాలు, యువజన సంఘాలపై దృష్టి కేంద్రీకరించి వారికి పెద్ద ఎత్తున నగదు పంపిణీ చేసే పనిలో ఉన్నట్లు ప్రచారం సాగుతుంది. ఇలా గెలుపే ధ్యేయంగా అభ్యర్థులు ఇన్నాళ్లు ప్రచారం చేయగా ఇప్పుడు ప్రలోభాలకు తెర లేపబోతున్నారు.

# టీ పిసిసి ప్రచార కమిటీ చైర్మన్ మధుయాష్కి గౌడ్ జన్మదిన వేడుకలు



**కోరుట్ల డిసెంబర్ 15 (మనం న్యూస్):** సోమవారం కోరుట్లలో టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మన్ మాజీ ఎంపీ మధు యాష్కిగౌడ్ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ మలిదశ తెలంగాణ ఉద్యమ పోరాట నాయకుడు మధు యాస్కి గౌడ్ అని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో కీలక పాత్ర పోషించిన వ్యక్తి మధు యాష్కి అని అన్నారు. పార్లమెంట్ లోపల పార్లమెంటు బయట తెలంగాణ సమాజంలో తెలంగాణ రాష్ట్ర ఉద్యమంలో కీలకపాత్ర వహించి తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో కీలక భూమిక పోషించారని నాయకులు అన్నారు. పార్లమెంట్లో తెలంగాణ బిల్లు ఆమోదింప చేయడంలో ప్రముఖ పాత్ర వహించారని నాయకులు అన్నారు ఈ కార్యక్రమంలో కోరుట్ల పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు తిరుమల గంగాధర్, బీసీ సెల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గడ్డం వెంకటేష్ గౌడ్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పెరుమాండ్ల సత్యనారాయణ, కోరుట్ల పట్టణ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు ఎండి నయీమ్, కిసాన్ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి పోతుగంటి శంకర్ గౌడ్, మ్యాదరి లక్ష్మణ్, కాంగ్రెస్ నాయకులు కృ రిజ్వన్, రియాజ్ కృ నజు, ఉప సర్పంచ్ సూరినేని అరుణ్ రావు, మంద రంజిత్, చిట్యాల లక్ష్మీనారాయణ తెడ్డు విజయ్, అమీర్, ముకేశ్, తదితర కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# ఉత్తమ ప్రతిభ చూపిన విద్యార్థులను అభినందించిన ఇంచార్జి కలెక్టర్



**రాజన్న సిరిసిల్ల,డిసెంబర్15(మనం న్యూస్):** తెలంగాణ గ్లోబల్ సమ్మిట్ లో జిల్లా కు చెందిన సోషల్ వెల్ఫేర్ డిగ్రీ కళాశాల విద్యార్థుల హస్త కళలు ప్రదర్శించగా, ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ వారిని అభినందించారు. హైదరాబాద్ లో ఇటీవల తెలంగాణ గ్లోబల్ సమ్మిట్ నిర్వహించగా, జిల్లాకు చెందిన సోషల్ వెల్ఫేర్ డిగ్రీ కళాశాలకు చెందిన బీ ఎస్ సీ (హానర్స్) డిజైన్ టెక్నాలజీ విద్యార్థులు ఈ నెల 8వ తేదీ నుంచి 13వ తేదీ వారు తమ నైపుణ్యంతో తీర్చిదిద్దిన ఫాబ్రిక్ పెయింటింగ్స్, గార్మెంట్స్, పెయింటింగ్స్, ఆర్ట్ గ్యాలరీ ఉత్పత్తులు ప్రదర్శించారు. ఈ సందర్భంగా ఆ కళాశాల ప్రిన్సిపాల్, స్టాఫ్ ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ను ఐ డీ ఓ సీ లో కలిసారు. వారి ఉత్పత్తులు పరిశీలించి, ఇంచార్జి కలెక్టర్ అభినందించారు.

వీరితోపాటు ప్రిన్సిపాల్ లావణ్య, పౌజియా బేగం, పల్లవి తదితరులు ఉన్నారు.

# అమృత్ 2.0 పనులు త్వరితగతిన పూర్తి చేయాలి



**రాజన్న సిరిసిల్ల, డిసెంబర్15(మనం న్యూస్):** అమృత్ 2.0 కింద చేపట్టిన పనులను త్వరితగతిన పూర్తి చేయాలని మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ అర్బన్ డెవలప్మెంట్(ఎంఏయూడీ) సెక్రటరీ శ్రీదేవి ఆదేశించారు. రాష్ట్రంలోని అన్ని అర్బన్ లోకల్ బాడిల్లో అమృత్ 2.0 కింద చేపట్టిన పనుల పురోగతిపై హైదరాబాద్ నుంచి అన్ని జిల్లాల అదనపు కలెక్టర్(లోకల్ బాడీస్), మున్సిపల్ కమిషనర్లు, పబ్లిక్ హెల్త్ ఇంజనీర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సోమవారం సమీక్ష నిర్వహించగా, జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయం నుంచి ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ హాజరయ్యారు.అమృత్ 2.0 కింద నీటి ట్యాంకుల నిర్మాణం, పైప్ లైన్ వేసే పనులను మొదలు పెట్టగా, అన్ని జిల్లాల వారీగా పనుల పురోగతిపై సమీక్షించారు. ఈ సందర్భంగా ఎంఏ యూడీ సెక్రటరీ శ్రీదేవి మాట్లాడుతూ.. అమృత్ 2.0 కింద చేపట్టిన పనులను నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని సూచించారు. పనులను వేగంగా పూర్తి చేసేందుకు కావలసిన సామగ్రి అందుబాటులో ఉండాలని, సిబ్బందిని నియమించుకోవాలని ఆదేశించారు. ఒక ప్రణాళిక ప్రకారం పనులు పూర్తి చేయాలని సూచించారు. పనులపై ప్రతి వారం సమీక్ష నిర్వహిస్తామని పేర్కొన్నారు. జిల్లాలో అమృత్ 2.0 కింద సిరిసిల్ల నియోజకవర్గంలో రూ. 100 కోట్ల నిధులతో నీటి ట్యాంకులు, పైప్ లైన్ పనులు మొదలు పెట్టారని, ఆయా పనుల్లో వేగం పెంచి పూర్తి చేయాలని సూచించారు. వేములవాడ మున్సిపల్ పరిధిలో రూ.13 కోట్లతో చేపట్టిన పనుల పురోగతిపై అభినందించారు. వీడియో కాన్ఫరెన్స్ లో సిరిసిల్ల, వేములవాడ మున్సిపల్ కమిషనర్లు ఖదీర్ పాషా, అన్వేష్, పబ్లిక్ హెల్త్ డీఈ వరుణ్, ఏఈలు తదితరులు పాల్గొన్నారు

# పావని ప్రాపర్టీ పేరుతో ఘరానా మోసం







**1200 లకే 107,105 గజాల ప్లాట్లు లక్కీ డ్రాలో**

**కుపాన్లు అమ్మే చివరి తేదీ డిసెంబర్ 14 ముగిసిన కానీ సభ్యులు కాలేదనే సాకుతో డ్రా చేయని స్కీమ్ నిర్వాహకుడు**

**ఎన్నికల విధులలో పోలీసులు ఉండడం వలన లక్కీ స్కీమ్ నిర్వాహకునికి కలిసొచ్చిన వైభోగం**

**మెట్ పల్లి డిసెంబర్ 15 ( మనం న్యూస్):** పావని ప్రాపర్టీ పేరుతో చేసిన ఘరానా మోసం పట్టణంలో దావానంల వ్యాపించింది. వివరాల్లోకి వెళ్తే పట్టణంలో గత రెండు నెలల క్రితం నుంచి. పట్టణానికి చెందిన ఓ వ్యక్తి పట్టణంలోని చైతన్య నగర్ లో పావని ప్రాపర్టీస్ పేరుతో, 1200 లకే 107,105 గజాల రెండు ప్లాట్లు ( పట్టణంలోని సాయిరాం కాలనీలో ఉన్నటువంటివి) లక్కీ డ్రాలో పెట్టి నట్లు. ఈ లక్కీ స్కీమ్ లో 2500 మంది సభ్యుల తో నిర్వహించనున్నట్లు తెలిపి. కూపన్లు అమ్మే చివరి తేదీ డిసెంబర్ 14 కూపన్లపై ముద్రించి పాంప్లెంట్లు పంచి లక్కీ డ్రా కూపాన్లు రాయడం మొదలుపెట్టాడు. ఇప్పటికే రెండు వేల చిల్లర కూపన్లు అమ్మేశాడు. అంతవరకు బాగానే ఉంది లక్కీ డ్రాలో పెట్టిన ప్లాట్లకు చెందిన రిజిస్ట్రేషన్ పేపర్లు ఉన్నవా? అవి అగ్రికల్చర్ భూములు అయితే వాటికి నాలా కట్టి ఉన్నదా. ప్లాట్ల వద్ద శుభ్రం చేసి ఈ ప్లాట్లు లక్కీ డ్రాలో పెడుతున్నట్లు బోర్డులు ఏమైనా పెట్టినాడా? ఈ లక్కీ డ్రా నిర్వహించడానికి ఆయనకు పర్మిషన్ ఉందా. అనేవి ఆలోచించకుండానే పలువురు లక్కీ కూపర్లు కొనేశారు. తీరా కూపన్లు అమ్మినా డిసెంబర్ 14వ తేదీ ముగిసిన డ్రా చేయకుండా. సభ్యులు కాలేరంటూ దాటవేశాడు పలువురు ఈ విషయాన్ని పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయాలనుకుంటే పోలీసులు ఎన్నికల విధులలో ఉన్నట్లు అది లక్కీ స్కీం నిర్వాహకుడికి కలిసి వచ్చినట్లు పలువురు చర్చించుకుంటున్నారు. ఇకనైనా సంబంధిత అధికారులు పట్టణంలో ఇలాంటి మోసాలు పునరావృత్తం జరగకుండా చూడాలని పలువురు కోరుతున్నారు.